ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 04.08.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. నీట్ నిరసనల సమయంలో పోలీస్ చర్య తో సహా వివిధ అంశాలపై ప్రతిపక్షాల గందరగోళం మధ్య పార్లమెంట్ ఉభయ సభలు ఈ రోజు మధ్యాహ్నం వరకు వాయిదా పడ్డాయి.
2. ప్రతిపక్షాలు పార్లమెంట్ లో ఏ అంశంపైనా చర్చలో పాల్గొనడం లేదని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, బిజేపి ప్రతినిధి సంబిత్ పాత్ర ఆరోపించారు.
3. దేశంలో వివిధ ప్రాంతాల్లో భారీ వర్షాల కారణంగా జానా జీవనం అస్తవ్యస్తమైనది, .
4. కొరియన్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ లో ఈ రోజు భారతీయ క్రీడాకారులు పలువురు మ్యాచ్ లు ఆడనున్నారు.

---------------------------

**LS - RS – ADJOURN**

నీట్ సమస్యపై విద్యార్థుల నిరసనల సందర్భంగా జరిగినట్లు ఆరోపించబడుతున్న పోలీసుల లాఠీఛార్జ్ వంటి వివిధ అంశాలపై ప్రతిపక్షాలు గందరగోళం సృష్టించడంతో లోక్‌సభ మధ్యాహ్నం 2:00 గంటల వరకు, రాజ్యసభ మధ్యాహ్నం 12:00 గంటల వరకు వాయిదా పడ్డాయి. ఉదయం 11:00 గంటలకు లోక్‌సభ ప్రారంభమైనప్పుడు, సభాపతి ఓం బిర్లా ప్రశ్నోత్తరాలను చేపట్టడానికి ప్రయత్నించగా, విద్యార్థుల నిరసనలపై పోలీసుల చర్యలంటూ ప్రతిపక్ష సభ్యులు ఆందోళనకు దిగారు. దీనిపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటన చేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. ప్రశ్నోత్తరాల సమయంలో సభకు అంతరాయం కలిగించడం తగదని, సభను నడపడానికి అందరూ సహకరించాలని శ్రీ బిర్లా కోరారు. పార్లమెంటు అనేది చర్చలు సంభాషణలకు వేదికైన అత్యున్నత ప్రజాస్వామ్య వేదిక అని, నినాదాలు చేయడానికి లేదా

ప్లకార్డులు ప్రదర్శించడానికి ఇది వేదిక కాదని స్పష్టం చేశారు. గందరగోళం కొనసాగడంతో లోక్‌సభను మధ్యాహ్నం 2:00 గంటలకు వాయిదా వేశారు. అదేవిధంగా, రాజ్యసభ ఉదయం 11:00 గంటలకు సమావేశమైనప్పుడు మంత్రులు పత్రాలను సభ ముందుంచారు. గృహనిర్మాణ పట్టణ వ్యవహారాల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ నివేదికను సభలో ప్రవేశపెట్టారు. అనంతరం చైర్మన్ సి.పి. రాధాకృష్ణన్ ప్రతిపక్షాల నిరసనల మధ్యే జీరో అవర్‌ను చేపట్టారు. ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే అయోధ్య రామమందిరంలో విరాళాల దొంగతనం జరిగిందన్న అంశాన్ని లేవనెత్తారు. దీనిపై పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు స్పందిస్తూ, గతంలో అయోధ్య రామమందిరాన్ని వ్యతిరేకించిన కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీలు ఇప్పుడు విరాళాల దొంగతనంపై ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. మొసలి కన్నీరు కారుస్తూ దేశాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని, దేశానికి క్షమాపణ చెప్పాలని అన్నారు. సభ అందరిదీ అని, కాంగ్రెస్ పార్టీ తమకు కేటాయించిన సమయాన్ని దుర్వినియోగం చేస్తోందని పేర్కొన్నారు. విద్యార్థులపై పోలీసుల చర్యలపై హోంమంత్రి సమాధానం ఇవ్వాలని కోరుతూ ప్రతిపక్ష సభ్యులు వెల్‌లోకి దూసుకెళ్లడంతో, గందరగోళం మధ్య చైర్మన్ సభను మధ్యాహ్నం 12:00 గంటలకు వాయిదా వేశారు.

**S/B – OM BIRLA**

**NSD**

---------------------------

**FUR REV. NDA-MEET**

నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ పార్లమెంటరీ పార్టీ వారపు వ్యూహాత్మక సమావేశం 'మంగళ మిలన్' పార్లమెంట్ భవనంలో ఈరోజు జరిగింది. ఈ సమావేశానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్‌తో పాటు ఇతర అగ్రనేతలు హాజరయ్యారు. కూటమిలో సంపూర్ణ ఐక్యతను ప్రదర్శించే లక్ష్యంతో పార్లమెంట్ సమావేశాల సమయంలో ప్రతి మంగళవారం ఈ సమావేశాలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. చివరిసారిగా ఈ సమావేశం జూలై 28న జరిగింది. తృణమూల్ కాంగ్రెస్ విడిపోయిన వర్గమైన, తాజాగా ఏర్పడిన 'నేషనలిస్ట్

సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియా' (NCPI)కి చెందిన ఎంపీలు కూడా ఈ కూటమి సమావేశానికి హాజరయ్యారు.

**NSD**

---------------------------

**KIRAN RIJIJU**

ముఖ్యమైన బిల్లులపై చర్చలో పాల్గొనకుండా ప్రతిపక్షాలు మొండికేశాయని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఆరోపించారు. పార్లమెంట్ వెలుపల మీడియాతో మాట్లాడుతూ, లోక్‌సభలో సుప్రీంకోర్టు సవరణ బిల్లు, 2026 ఆమోదం పొందిందని, అయితే ప్రతిపక్ష పార్టీల నుండి ఏ ఒక్క సభ్యుడు కూడా చర్చలో పాల్గొనలేదని రిజిజు చెప్పారు. అదేవిధంగా, రాజ్యసభలో సూక్ష్మ, చిన్న మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధి బిల్లు 2026 ఆమోదం పొందిందని, కానీ ప్రతిపక్షాలు పాల్గొనలేదని ఆయన తెలిపారు. సభలో తమకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని పార్లమెంట్ వెలుపల ప్రతిపక్ష సభ్యులు ఆరోపిస్తున్నారని, అయితే వారికి అవకాశం ఇచ్చినప్పుడు వారు మాట్లాడటానికి ఇష్టపడటం లేదని రిజిజు అన్నారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలను ముందుకు వెళ్లకుండా అడ్డుకుంటోందని బిజేపి ఆరోపించింది. కాంగ్రెస్ దాని మిత్ర పక్షాల సభ్యులు జీరో అవర్, ప్రశ్నోత్తరాల సమయంలోను కావాలనే ఆందోళనలు చేస్తున్నారని మీడియా సమావేశంలో బీజేపి జాతీయ అధికార ప్రతినిధి సంబిత్ పాత్ర చెప్పారు. పౌరులకు ప్రయోజనకరమైన బిల్లులు ఆమోదించే సమయంలో చర్చల్లో కాంగ్రెస్ పార్టీ పాల్గొనడం లేదని ఆయన విమర్శించారు. పార్లమెంట్ మకరద్వారం వద్ద హిందువులను, స్వామిజీల నమ్మకాలను బాధపెట్టే విధంగా విన్యాసాలు చేస్తూ ప్రతిపక్ష పార్టీ ప్రవర్తిస్తుందని సంబిత్ పాత్ర అన్నారు. జార్ఖండ్ లో విద్యార్థుల నిరసనలకు కాంగ్రెస్ పార్టీ మద్దతుగా ఒక్క మాట కూడా మాట్లాడలేదని ఆయన పేర్కొన్నారు.

**S/B – SAMBITH PATRA**

**NSD**

---------------------------

**Ministry of Road Transport**

ద్విచక్ర రోడ్డు అంబులెన్స్‌లను అత్యవసర వైద్య సంరక్షణ కోసం అందుబాటులోకి తీసుకురావడానికి, కేంద్ర మోటార్ వెహికల్ రూల్స్, 1989కి సవరణను ప్రతిపాదిస్తూ రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ ఒక ముసాయిదా నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఈ ప్రతిపాదిత అత్యవసర అంబులెన్స్ సేవ మరింత వేగవంతమైన అత్యవసర ప్రతిస్పందనకు తోడ్పడుతుందని మారుమూల ప్రాంతాలలో అత్యవసర వైద్య సంరక్షణను మెరుగుపరుస్తుందని మంత్రిత్వ శాఖ చెప్పింది.

**NSD**

---------------------------

**IMD-WEATHER**

అస్సాం, మేఘాలయ, సబ్-హిమాలయన్ పశ్చిమ బెంగాల్ సిక్కింలలోని కొన్ని ప్రాంతాలలో ఈరోజు అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. అరుణాచల్ ప్రదేశ్, బీహార్, నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, త్రిపురలలోని కొన్ని ప్రాంతాలలో కూడా ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. వాతావరణ శాఖ ప్రకారం.. ఢిల్లీ, హర్యానా, చండీగఢ్, జమ్మూ కాశ్మీర్, కేరళ, మాహే, హిమాచల్ ప్రదేశ్, ఒడిశా ఉత్తర ప్రదేశ్‌లలోని భాగాలు కూడా ఈరోజు మోస్తరు నుండి భారీ వర్షాలు పొందే అవకాశం ఉంది.

**NSD**

---------------------------

**ASSAM – FLOOD**

భారత వాతావరణ శాఖ (IMD) ఈరోజు రేపు మేఘాలయ అరుణాచల్ ప్రదేశ్‌లలో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. ఈ వాతావరణ వ్యవస్థ అస్సాంలోని అనేక జిల్లాలను, ముఖ్యంగా ఆ రెండు పొరుగు రాష్ట్రాలను ఆనుకుని ఉన్న ప్రాంతాలను ప్రభావితం చేసే అవకాశం ఉంది. అస్సాంలోని కచార్, దిమా హసావ్, వెస్ట్ కార్బి ఆంగ్లాంగ్, బిశ్వనాథ్, లఖిపూర్, ధేమాజీ తీన్సుకియా జిల్లాలను ఈ వాతావరణ పరిస్థితులు ప్రభావితం చేయవచ్చని IMD పేర్కొన్నట్లు తెలిపింది. అస్సాంను ఆనుకుని ఉన్న నాగాలాండ్ జిల్లాలకు

IMD ఎల్లో వార్నింగ్ జారీ చేసింది, ఇది చరైదేవ్, శివసాగర్, జోర్హాట్  గోలాఘాట్ జిల్లాలపై ప్రభావం చూపవచ్చు.

**NSD**

**----------------------------**

**ODISHA - FLOOD UPDATE**

ఒడిశాలో మహానది  ఇతర ప్రధాన నదులలో వరద నీరు క్రమంగా తగ్గుముఖం పట్టడంతో వరద పరిస్థితి మెరుగుపడుతోంది. అయినప్పటికీ, అత్యధికంగా ప్రభావితమైన గ్రామాలలో వేలాది మంది ప్రజలు ఇప్పటికీ నీట మునిగిన ప్రాంతాలు  దెబ్బతిన్న ప్రాథమిక సేవల కారణంగా ఇబ్బంది పడుతున్నారు. రాబోయే రెండు రోజులకు గాను భారత వాతావరణ శాఖ కొత్త వర్షపాత హెచ్చరికలను జారీ చేసింది. సోమవారం రాత్రి నుండి మహానదిలో వరద నీరు తగ్గుతుండటంతో జగత్‌సింగ్‌పూర్ జిల్లాలోని అనేక గ్రామాలకు పాక్షిక ఉపశమనం లభించింది. అయితే లోతట్టు ప్రాంతాల నుండి నీరు పూర్తిగా ఇంకిపోకపోవడంతో చాలా కుటుంబాలు ఇంకా నిరాశ్రయులుగానే ఉన్నారు.

**NSD**

**----------------------------**

**KERALAM - ORANGE ALERT**

కేరళలో భారీ వర్షాల నేపథ్యంలో తిరువనంతపురం, కొల్లాం మినహా మిగిలిన 12 జిల్లాలకు నేడు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. తిరువనంతపురం, కొల్లాం జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 353 సహాయక శిబిరాలు పనిచేస్తుండగా, వాటిలో 13,496 మంది ఆశ్రయం పొందుతున్నారు. ఇప్పటివరకు 56 ఇళ్లు పూర్తిగా, 499 ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి.

**NSD**

**----------------------------**

**REV. DAY BADMINTON-KOREA MASTERS**

భారత షట్లర్ తుషార్ సువీర్ ఈరోజు సౌరభ్ కొరియా మాస్టర్స్ 2026 క్వాలిఫైయింగ్ మ్యాచ్‌లో జపాన్‌కు చెందిన షోగో ఒగావా చేతిలో ఓడిపోయి టోర్నమెంట్ నుండి నిష్క్రమించారు. దక్షిణ కొరియాలోని అసాన్ నగరంలో ప్రారంభమైన BWF సూపర్ 300 టోర్నమెంట్ అయిన కొరియా

మాస్టర్స్ 2026 ఈ నెల 9వ తేదీ వరకు జరగనుంది. మహిళల డబుల్స్‌లో ప్రియా కొంజెంగ్‌బామ్, శ్రుతి మిశ్రా  పురుషుల డబుల్స్‌లో కృష్ణ ప్రసాద్ గరగ, పృథ్వీ కృష్ణమూర్తి రాయ్ ఈరోజు బరిలోకి దిగనున్నారు. పీవీ సింధు, ఉన్నతి హుడా విశ్రాంతి తీసుకుంటున్నందున, తన్వి శర్మ భారతదేశ మహిళల సింగిల్స్ పోటీలో ప్రధాన ఆకర్షణగా ఉన్నారు.

**NSD**

---------------------------

**LS - RS – ADJOURN:** The Lok Sabha has been adjourned till 2:00 PM, and the Rajya Sabha adjourned till 12 noon following opposition uproar over several issues, including alleged police action during students' protest over NEET issue. When the Lok Sabha began its proceedings at 11 AM, Speaker Om Birla tried to take up the Question Hour, but the opposition members raised the issue of alleged police action during students' protest. The opposition members were demanding a statement from Union Home Minister Amit Shah on alleged police action during students' protests. Mr Birla urged all members to cooperate in running the House, saying that disruption during Question Hour is not appropriate. The Speaker said that he had yesterday appealed to all political parties during the Business Advisory Committee meeting, emphasising that Parliament is the highest forum of democracy meant for discussion and dialogue. (BYTE - OM BIRLA) The Speaker stated that Parliament is not a platform for sloganeering or for bringing placards. As the pandemonium continued, the Lok Sabha was adjourned till 2:00 PM. Rajya Sabha has also been adjourned till 12 noon over the same issue. When the House assembled at 11:00 AM, the Ministers laid papers on the table of the House. The report of the department-related Parliamentary Standing Committee on Housing and Urban Affairs was tabled in the House. Then Chairman C P Radhakrishnan took up the Zero Hour amid opposition uproar. Leader of the Opposition Mallikarjun Kharge raised the matter of alleged theft of donations from the Ayodhya Ram Temple. Parliamentary Affairs Minister Kiren Rijiju said that the Congress Party and the Samajwadi Party, which opposed the Ram temple in Ayodhya, are now attempting to mislead the public by staging a

drama regarding the alleged theft of donations. He stated that these people are misleading the nation by shedding crocodile tears and they should apologise to the country. (BYTE - KIREN RIJIJU) Mr Rijiju said that the House belongs to everyone and the main opposition party Congress is misusing the time allotted to them. He said that other members who have given notices should also be given an opportunity to speak. The Opposition members came to the well demanding a reply from Union Home Minister Amit Shah on alleged police action against students. As the ruckus continued, the Chairman adjourned the House till 12 noon.

**FUR REV. NDA-MEET:** The National Democratic Alliance (NDA) Parliamentary Party's weekly strategy meeting, known as Mangal Milan, was held at the Parliament House today. Prime Minister Narendra Modi, Union Home Minister Amit Shah, Defence Minister Rajnath Singh, External Affairs Minister Dr S Jaishankar and other leaders were present at the meeting. The meetings are traditionally held on Tuesdays during Parliament sessions with an aim to demonstrate complete alliance unity. The meeting last took place on the 28th of July. MPs from Trinamool's breakaway faction, the newly formed Nationalist Citizens Party of India (NCPI) also attended the alliance meeting.

**REV. DAY BADMINTON-KOREA MASTERS:** India's Tushar Suveer has been knocked out today of the Korea Masters 2026 after losing his qualifying match against Japan's Shogo Ogawa. The Korea Masters 2026, a BWF Super 300 tournament, begin today in Asan, South Korea. The tournament will run until 9th of this month. In women's doubles, Priya Konjengbam and Shruti Mishra and in the men's doubles, Krishna Prasad Garaga and Pruthvi Krishnamurthy Roy will be in action today. With PV Sindhu and Unnati Hooda taking a break, Tanvi will lead India's women's singles campaign. India's top men's doubles pair, Satwiksairaj Rankireddy and Chirag Shetty, will also miss the tournament as Satwik continues to recover from a shoulder injury.

The Korea Masters will serve as an important event for Indian players to gain confidence and ranking points ahead of the 30th edition of the BWF World Championships, which will be held in New Delhi later this month .

Union Parliamentary Affairs Minister Kiren Rijiju has accused the opposition of not participating in the discussion on important bills. Talking to media outside Parliament, Mr Rijiju said that in the Lok Sabha today, the Supreme Court (Number of Judges) Amendment Bill, 2026 was passed but no member from Opposition parties took part in the discussion. The Minister said, similarly, in the Rajya Sabha, the Micro, Small and Medium Enterprises Development (Amendment) Bill 2026 was passed, but the opposition did not participate. Mr Rijiju added that the opposition members outside the parliament claimed that they are not being allowed to speak in the House, but when they are given the opportunity, they do not want to speak. Meanwhile, Congress President and Leader of Opposition in the Rajya Sabha, Mallikarjun Kharge, demanded a statement from the Government in the House regarding the alleged police action against the students, who were protesting at Jantar Mantar on the NEET Paper leak issue. Talking to reporters outside Parliament, Mr Kharge said that the Home Minister Amit Shah should come to Parliament and make a statement regarding the issue.

The Ministry of Road Transport has provided a draft notification proposing an amendment to the Central Motor Vehicles Rules, 1989 to bring two-wheeled road ambulances for emergency medical care. The Ministry underlined that the proposed emergency ambulance service will support faster emergency response and improve access to emergency medical care in remote areas. The Ministry also issued a draft notification proposing amendments to the Central Motor Vehicles Rules, 1989, for the phased implementation of Vehicle-to-Vehicle (V2V) communication systems in motor vehicles. It said that the V2V communication will help to line up crucial information that can provide advance warnings to drivers or vehicle systems in safety-criticalsituations, including sudden braking, forward-collision risk, unsafe lanechanges and the approach of emergency vehicles.

**IMD-WEATHER:** India Meteorological Department has forecast extremely heavy rainfall today over parts of Assam, Meghalaya, Sub Himalayan West Bengal and Sikkim. Heavy to very heavy rainfall is also expected today in

places over Arunachal Pradesh, Bihar, Nagaland, Manipur, Mizoram and Tripura. According to the Met Department parts of Delhi, Haryana, Chandigarh, Jammu and Kashmir, Kerala, Mahe, Himachal Pradesh, Odisha and Uttar Pradesh are also likely to receive moderate to heavy rainfall during the day. IMD also predicted thunderstorm conditions over Andaman and Nicobar Islands today. Similar weather conditions are also expected over Andhra Pradesh, Coastal Karnataka, Kerala and Mahe, Lakshadweep and North Interior Karnataka.

**ASSAM – FLOOD:** The India Meteorological Department (IMD) has forecast extremely heavy rainfall in Meghalaya and Arunachal Pradesh today and tomorrow. The weather system is likely to impact several districts of Assam, particularly those bordering the two neighbouring states. "The IMD has stated that the resulting weather conditions may affect Cachar, Dima Hasao, West Karbi Anglong, Biswanath, Lakhimpur, Dhemaji and Tinsukia districts of Assam. The IMD has also issued a yellow warning for most districts of Nagaland bordering Assam, which could impact Charaideo, Sivasagar, Jorhat and Golaghat districts. The Assam State Disaster Management Authority has urged people in the concerned districts to take all necessary precautions and remain vigilant. Meanwhile, with the flood situation improving and floodwaters receding in the worst-affected districts of Sivasagar, Jorhat, Charaideo and Golaghat, most inmates of relief camps have returned to their homes. However, around 11 thousand people continue to stay in relief camps in Sivasagar district. With two more flood-related deaths reported yesterday, the death toll in the state has risen to 87.

**ODISHA - FLOOD UPDATE**

The flood situation in Odisha continues to improve with the Mahanadi and other major rivers receding steadily. However, thousands of people in the worst-affected villages are still struggling with waterlogging and disrupted basic services. The India Meteorological Department has issued fresh rainfall warnings for the next two days. "In Odisha, the post-flood situation is gradually improving as floodwaters in the Mahanadi have been receding since Monday night, bringing partial relief to several villages in Jagatsinghpur district. However, many families remain displaced as water is yet to drain completely from low-lying areas. In many villages

of Bhadrak district, residents have been living in waterlogged conditions for the past eight days and are using makeshift stoves to cook as LPG supply and firewood remain inaccessible. Meanwhile, the Hirakud Dam authorities are releasing flood water through 13 sluice gates in a regulated manner following a decline in inflow, helping ease pressure on the reservoir. The IMD has issued a heavy rainfall warning for seven districts and forecast thunderstorms and lightning across several parts of the state over the next two days, with Mayurbhanj likely to receive the heaviest rainfall.

**KERALAM - ORANGE ALERT:** Orange alert of heavy rainfall has been declared in 12 of 14 Districts of Keralam Today. Orange Alert, indicating very heavy isolated rainfall, has been issued for all districts in Keralam except Thiruvananthapuram and Kollam. Yellow Alert, indicating heavy isolated rainfall, is in effect for Thiruvananthapuram and Kollam districts. A total of 353 relief camps are functioning across the state with 13,496 people. A total of 56 houses have been completely destroyed, while 499 houses have been partially damaged. Sixteen deaths have been reported, and five people remain missing. Meanwhile, the IMD has informed that the intensity of rainfall across the state is expected to decrease from Wednesday onward.